**మరో రెండు వచనాలను చదివినప్పుడు మరొక గందరగోళ పరిస్థితి మనకెదురవుతుంది.**

1కొరింథీ. 11:8-9లో ...

"స్త్రీ పురుషుని నుండి కలిగినే గాని
పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు.
మరియు స్త్రీ పురుషుని కొరకే గాని
పురుషుడు స్త్రీ కొరకు సృషింపబడలేదు"

**Key Term**

***διά = dia***

**for, because of, on account of, for the sake**

**దేవుడు స్త్రీని ఎందుకు సృష్టించాడో దాని మూలాన్ని ఉద్దేశాన్ని పౌలు ఇక్కడ తెలియచేస్తున్నాడు.**

మొదటి స్త్రీ, మొదటి పురుషుని నుండి కలిగినదనే చారిత్రాత్మక సత్యము 11:8లో ఋజువు చేయబడింది. 11:9లో స్త్రీలు పురుషుల సంతోషం కొరకు, వారి స్వాధీనములో వుండుటకొరకు, వారి వుపయో గముకొరకు సృష్టింపబడినట్టు పౌలు చెప్పుటలేదు. మరోసారి ఇంకొక చిన్న గ్రీకు పదమైన 'డ్యా' ను చూద్దాం. ఇదొక ప్రత్యేక అర్థాలతో కూడినది. దీనిన గూర్చి www.BlueLetterBible.org నందు పరిశీలించండి. ఈ 'డ్యా' అనేది చాలావరకు 'బట్టి' లేక 'నిమిత్తము' అను అర్థాలను కలిగి వున్నది. ఎందుకిది? ఎందుకంటే మొదటి మనుష్యుడు ఒంటరితనముతో నుండుటను బట్టి స్త్రీ సృష్టింపబడింది. అతని ఒంటరితనమును తీసివేయు 'నిమిత్తము' స్త్రీ సృష్టింపబడింది. ఈ 'డ్యా' అనే అక్షరానికి 'ద్వారా' అనే మరో అర్థమున్నది. మొదటి స్త్రీ మొదటి పురుషుని 'ద్వారా' నిర్మించబడింది. ఒకటికొకటి వ్యతిరేకము కాదు.

**ఒంటరిగావున్న పురుసుడ్ని, స్త్రీ సంరక్షించింది అని 'డ్యా' అనే సమచ్ఛయం తెలియచేయుచున్నది!**

**ముగింపు**

పురుషాధిక్యతను వెదుకుచున్నవారికి 1కొరింథీ. 11:7-9 వచనాలు చక్కటి జవాబును అందించు చున్నాయి. స్త్రీ పురుషులిద్దరు దేవుని స్వరూపమందు సృష్టింపబడ్డారని గ్రహించారా? పౌలు దీనిని సంపూర్తిగా ఎరిగియున్నాడు. 'డె' కు 'కూడా' అని అర్థము. 'డ్యా' కు 'బట్టి'అని అర్థము. ఈ సమచ్ఛయములను అర్థము చేసికొనినప్పుడు ప్రతి కలవరం పరిష్కరించబడుతుంది.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?